తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్

శనివారం

13 డిసెంబర్ 2025

పేజీలు : 08




## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ రూరల్,డిసెంబర్12(జనంసాక్షి)**: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరోసారి పిఓ లకు తమ ఎన్నికల విధులపై కీలక సమాచారం అందించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి సమయానికి చేరుకోవడంతో మొదలుకొని ఎన్నికల సామాగ్రి స్వీకరణ, పోలింగ్ కేంద్రాలకు చేరుకొనుట, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, తదితర అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, అధికారులందరూ అదే స్ఫూర్తితో పనిచేసి రెండో విడత ఎన్నికల మిగతా 7లో..

# రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**• భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 12(జనంసాక్షి)**: రెండో విడత పంచాయతీ ఎన్నికలను వరంగల్ జిల్లాలోని నాలుగు మండలాల్లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి, ఈ నెల 14న జరుగనున్న రెండవ విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను వివరంగా పరిశీలించారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో నిర్వహించనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ సామగ్రి, లాజిస్టిక్స్, సిబ్బంది కేటాయింపు, భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమర్ధవంతమైన, పారదర్శకమైన, ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హరిత పర్యావరణహిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పర్యావరణ హిత చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన వ్యవస్థలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భనలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓ ఉమారాణి, దుగ్గొండి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఎంపీడీవో ఆకుల అరుంధతి, స్థానిక తహసీల్దార్, రాజేశ్వరరావు పోలింగ్ సిబ్బంది త అధికారులు పాల్గొన్నారు.



# ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు..

**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 12 (జనం సాక్షి )**:హనుమకొండ జిల్లాల్లోని ఐదు మండలాల్లో ఈ నెల 14న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనుండగా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఆయా మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ధర్మసాగర్,హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో,ఐనవోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అందజేసేందుకు టెంట్లు వేసి కౌంటర్లు, ఫర్నిచర్, తాగునీరు, భోజన వసతి, తదితర ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రితో గ్రామ పంచాయతీల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి

**• మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 12 (జనం సాక్షి)**: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓటర్లను వేడుకున్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని పార్టీ బలాన్ని చూసి నర్సపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలువలేదని ఐదు కోట్ల ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రచారానికి తీసుకువచ్చి వార్డు సభ్యులు సర్పంచ్ల ఎన్నికలలో నిసిగ్గుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేసిన అభివృద్ధి ఏమైనా ఉంటే ప్రజలను ఓట్లు అడగాలి, లేదు అంటే అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పెద్ది కోరారు. రైతులను నిరుద్యోగులను వృద్ధులను యువకులను విద్యార్థులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్న మొగిలి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు మాజీ ఎంపీపీ, కాట్ల కోమల భద్రయ్య క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## గజ... గజ...!
# వణుకు పుట్టిస్తున్న చలి తీవ్రత

## ఉదయం, సాయంత్రం వేళల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 12 (జనం సాక్షి):** ఒక వైపు చలి... మరోవైపు చల్లటి గాలి... అంతేకాక తెల్లవారుజామున మంచు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. అదేవిధంగా రోజు రోజుకు చలి తీవ్రత వణుకు పుట్టిస్తుంది. పగలు రాత్రి తేడా లేకుండా చలి గజగజ వనికిస్తూ తన ప్రతాపాన్ని చూపిస్తుంది. గత వారం రోజులుగా సాయంత్రం వేళలో చలి తీవ్రత ఒక్కసారిగా బాగా పెరిగింది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. అంతేకాక తెల్లవారుజామున అక్కడక్కడ మంచి దుప్పటి కప్పేసినట్లుగా మంచు విపరీతంగా కురుస్తుంది. గత వారం రోజులుగా తగ్గుముఖం పడుతున్న ఉష్ణోగ్రతలతో గురువారం రాత్రి శుక్రవారం ఉదయం నాటికి ఒక్కసారిగా 14 డిగ్రీలకు పడిపోయింది. దీంతో గ్రామాలలోని ప్రజలు చలి తీవ్రతను తట్టుకోలేక చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయం, సాయంత్రం వేళలో చలిమంటలను వేస్తూ ఉపశమనం పొందుతున్నారు. సాయంత్రం 5 గంటల నుండి చలి తీవ్రత బాగా పెరిగిపోతుంది. శుక్రవారం ఉదయం చల్లటి గాలులతో ఉదయం 10 గంటల వరకు కూడా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లోని యువకులు, పెద్దలు, వృద్ధులు, పిల్లలు ఎక్కడ చూసినా గ్రామాలలో చలిమంటలను కాస్తూ కనిపించారు. అదేవిధంగా ఉదయం 10 గంటలు దాటినా బయటకి వెళ్లాలంటే చలి తీవ్రతను తట్టుకోలేక జనాలు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

### వెచ్చని వస్త్రాలు ధరించాలి...

**సరోజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని, చెన్నారావుపేట.**

చలి తీవ్రత ఒక్కసారిగా బాగా పెరిగింది. ఉష్ణోగ్రతలు కూడా 14 డిగ్రీలకు పడిపోయాయి. ఎక్కువగా ఈ సమయంలో వేడి పదార్థాలు అన్నం, కూరలు, టి, పాల లాంటివి వేడిగా ఉన్న వాటిని తీసుకోవాలి. అలాగే వెచ్చని దుస్తులు ధరించాలి. అంతేకాక ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు చెవులు, ముక్కులోకి చల్ల గాలి వెళ్లకుండా మాస్కులు, స్వెటర్లు ధరించి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నపిల్లల విషయం పట్ల కూడా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సాధ్యమైనంతవరకు ఇళ్లలోనే ఉండే విధంగా చూసుకోవాలి. లేకుంటే చలి ప్రభావంతో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

# ఆశీర్వదించండి అండగా ఉంటా

## పెద్దతూండ్లలో దూసుకుపోతున్న శ్రీధర్



**మల్హర్, డిసెంబర్ 12(జనం సాక్షి)**మండలంలోని పెద్ద తూండ్ల గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మందపెల్లి శ్రీధర్ ప్రచారం లో దూసుకు పోతున్నారు. గతంలో రెండు టర్ములు వార్డు సభ్యులుగా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేసిన అనుభవం ఉంది. ప్రజల్లో సౌమ్యుడుగా ఉన్న పేరు తో పాటు మృదు స్వాభావం కలిగిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందారు. బలహీన వర్గాలకు చెందిన బహుజన బిడ్డగా చదువుకున్న వ్యక్తిగా గ్రామా పరిపాలన పై అనుభవం ఉన్న శ్రీధర్. పుట్టిన గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికై అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో బరిలో నిలిచారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్య లు అడిగి తెలుసుకుని,గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని బరోసా కల్పిస్తున్నారు. గ్రామం లోని ప్రధాన సమస్యల మహిళల అభివృద్ధి, వృద్ధుల, పెన్షన్లు, సిసి రోడ్లతో పాటు పలు అభి వృద్ధి పనులపై ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సహకరిస్తే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిచి అభివృద్ధి చేసి చూపిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమపై నమ్మకంతో గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

## గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న

చెన్నారావుపేట, డిసెంబర్ 12 (జనం సాక్షి): మండలంలోని కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు సుధాకర్, గుగులోతు బాలు, బిచ్చ, మూడు స్వామి, మాజీ వార్డ్ మెంబర్ శ్రీను, రవి, పాల్తీయ రవి, బానోత్ సంపత్, రవి, మూడు వినోద్, నునావత్ సీతారాం, బానోత్ శంకర్, గుగులోతు శంకర్ లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ లు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి. ప్రభాకర్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నియంత్రించే అధికారులే కొమ్ము కాస్తున్నారా

- అద్దె సర్టిఫికెట్ల షాపులపై చర్యలు శూన్యమేనా
- చర్యలు లేకుండా మామూ'ళ్ళు' లుగా తీసుకుంటున్న అధికారులు
- పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యమే... ప్రజల పాలిట శాపమా
- మెడికల్ మాఫియా తెర వెనక ఉన్నదెవరు
- మెడికల్ మాఫియా పై ఇంటిలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం



**మంగపేట డిసెంబర్ 12(జనంసాక్షి)**గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ప్రజలే టార్గెట్ గా కొందరు (ఫార్మసీ) అద్దె సర్టిఫికెట్ మెడికల్ షాపుల నిర్వాహకులు విద్యా అర్హతలకు సంబంధం లేకుండా ఇష్టానుసారంగా షాపులను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే లాభార్జన ధ్యేయంగా వారు వ్యవహరిస్తున్న తీరు కలవరప రుస్తుంది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే మామూ'ళ్లు' లుగా తీసుకుంటున్న తీరు పలు రకాల అనుమానాలకు తావిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా మెడికల్ మాఫియా పై వరుస కథనాలు బయటికి వస్తున్న తరుణంలో అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రపు తనిఖీలు చేయటంలో ఆంతర్యం ఏమిటో అని ప్రజలు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. ఈ మెడికల్ మాఫియా తెర వెనుక ఉన్న వ్యక్తి ఎవరని..? అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్త పరుస్తున్నారు. అసలు ఈ మాఫియాకు సంబంధిత అధికారులే కొమ్ముకాస్తున్నారా...? అనే కోణంలో కూడా ఆలోచించవలసి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 20 నుండి 30 సంఖ్యలో మెడికల్ షాపులు ఉండగా అందులో కేవలం ' సింగిల్ డిజిట్ ' లోనే ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ నిర్వాహకులే నిర్వహించడం జరుగుతుందని మిగతావి కేవలం ఫార్మసీ చేసినటు వంటి వారి పేరుపై ఉన్న సర్టిఫికెట్ లను మెడికల్ షాపులలో నెలకొల్పి అనార్హులే మెడికల్ షాపులను నిర్వహి స్తున్నారని సమాచారం.. ఈ తతంగమంతా కొన్ని ఏళ్లుగా నడుస్తున్న కూడా అధికారుల కండ్లకు కనిపించలేదా అని ప్రజలు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. ఇలా మెడికల్ షాపులు నిర్వహించే విద్యార్హతలు లేకుండా షాపులు నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడే హక్కు ఎవరిచ్చారని అలాంటి మెడికల్ షాప్ నిర్వాహకలను నియంత్రించే అధికారులే ఇలా కొమ్ము కాస్తే ఎలా అని ప్రజలు తీవ్రస్థాయిలో అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అలాగే కొం దరు మెడికల్ షాపుల నిర్వాహకులు లాభార్జనే ధ్యేయంగా జనరిక్ మెడిసిన్ లను సైతం గుట్టుచప్పుడుగా అమ్మకాలు చేస్తూ ఇవే మెడిసిన్ మంచిగా పని చేస్తాయని అమాయక ప్రజలకు చెప్పుతూ బ్రాండెడ్ మందుల స్థానంలో జనరిక్ మెడిసిన్ అంట కడుతూ బ్రాండెడ్ మందుల ధరలను చెబుతున్నారు. ఈ మందులను తీసుకున్నవారికి కనీసం బిల్లులు కూడా ఇవ్వకపోవడం మెడికల్ షాపు నిర్వాహకులు చెప్పిందే రేటుగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి తతంగాలు జరుగుతున్న కూడా కనీసం పర్యవేక్షించే అధికారులు సైతం ఈ మెడికల్ మాఫియాకు కొమ్ము కాయడం ఏంటి అని అధికారుల తీరులపై తీవ్రంగా మండిప డుతున్న ట్లు సమాచారం. తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే అద్దె సర్టిఫికెట్ లతో కనీస విద్యార్హత లేకుండా నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని మళ్లీ అట్టి షాపు నిర్వాహన జరగకుండా పూర్తిగా మూసివేసే విధంగా ప్రక్షాళన చేయవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

# వరంగల్ తూర్పు అధికార పార్టీలో వర్గపోరు



## ఓ వర్గం నాయకుల రహస్య సమావేశం

## అభివృద్ధిలో వెనుకబడిన తూర్పు నియోజకవర్గం

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అధికార పార్టీ అంతర్గత కలహాలు మళ్ళీ చర్చనీయాంశమయ్యాయి. తాజాగా అధికార పార్టీకి చెందిన ఓ వర్గం నాయకులు ఏర్పాటు చేసిన రహస్య సమావేశం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఉన్నారు. అందరిని ఏకీకృతం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్టు తెలుస్తుంది. దీని ప్రభావం భవిష్యత్తులో నియోజకవర్గంపై పడే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా స్థానిక సమస్యలు, ప్రజా సమస్యలపై కాకుండా పదవుల కోసం జరుగుతున్న కసరత్తులు, వర్గపోరాటాలు ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన నాయకులు మధ్య ఐక్యత లేకపోవడమే కాకుండా ఆదిపత్య పోరు వల్ల సామాన్య కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలను పరిష్కరించే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు, వరద బాధితుల నష్టపరిహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టగా.., అధికార పార్టీ నాయకులు మాత్రం అంతర్గత రాజకీయాలు, ఆధిపత్య పోరాటాల్లో మునిగిపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సమస్యలు పక్కన పడుతున్నాయన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. అభివృద్ధి పరంగా పరిశీలిస్తే, వరంగల్ తూర్పు పక్క నియోజకవర్గమైన పశ్చిమతో పోలిస్తే వెనుకబడింది. ముఖ్యంగా నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల పురోగతిలో తూర్పు ప్రాంతం నిర్లక్ష్యం గురవుతోంది. ఇంకా ప్రభుత్వ కార్యాలయాలన్నీ హన్మకొండలోనే కొనసాగుతుండటం స్థానికులకు ఆవేదన కలిగిస్తోంది. సమస్యలను పరిష్కరించడంలో కాకుండా వర్గపోరు, అంతర్గత రాజకీయాలతో ముందంజలో ఉండే నాయకుల ధోరణి స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. “పదవుల కోసం పోరాటాలు, అధికార పార్టీ రెండు వర్గాల మధ్య తూర్పు నాయకుల ప్రవర్తన వింతగా కొనసాగుతున్నా, ప్రజా ప్రయోజనాల కోసం ఒక్క అడుగు ముందుకు వేయడం లేదు” అనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రజలు ఆశిస్తున్నది అభివృద్ధి, పారదర్శక పాలన. కానీ రాజకీయ నాయకులు మాత్రం సమీకరణాల గణాంకాల్లో చిక్కుకుని వరంగల్ తూర్పు ప్రజల ఆకాంక్షలను మరచిపోయినట్టే కనిపిస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చేస్తారన్న ఆశతో ఉన్న ప్రజలకు నిరాశే మిగులుతోంది.

# మంథని సబ్ డివిజన్‌కు వన్నెతెచ్చిన క్రికెట్ రాణి

**తూర్పు డివిజన్లో మెరుస్తున్న విద్యార్థినీ**
**బహుముఖ ప్రతిభను కనబరుస్తున్న పాల్గుణ రెడ్డి**
**అండర్ 19 మహిళల వన్డే క్రికెట్ జట్టులో ఎంపిక**
**అనేక రంగాల్లో మెరిసిన గంగారం వాసి**



**కాటారం డిసెంబర్ 12( జనం సాక్షి ):** గ్రామీణ ప్రాంతంలో జన్మించిన శ్లోక పాల్గుణ రెడ్డి జాతీయస్థాయి అండర్ 19 మహిళల వన్డే క్రికెట్ జట్టులో ఆడెందుకు ఎంపికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండలంలోని గం గారం గ్రామానికి చెందిన బొమ్మన రాజలింగారెడ్డి బుచ్చక్కల దంపతుల పుత్రుని జైపాల్ రెడ్డి రాజేశ్వరి పుత్రిక శ్లోక పాల్గుణ రెడ్డి క్రికెట్ తో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ బహుముఖ ప్రతిభను కనబరుస్తుంది. హెచ్ సీ ఏ తెలంగాణ తరపున బీసీసీఐ తెలంగాణ అండర్-19 మహిళల వన్డే క్రికెట్ జట్టుకు ఎంపికైంది. అలాగే జాతీయ అండర్-14లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఐసీఎస్ఐ ఎస్ జీ ఆఫ్ ఐ భారత జట్టులో స్థానం సంపాదించింది. క్రికెట్ కాకుండా త్రోబాల్, అబాకస్, కూచిపూడి- వివిధ రంగాల్లో రాణించిన బహుముఖను పోషిస్తుంది.దుబాయిలో కూచిపూడి నాట్యం చేయగా నాట్య మయూరి ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకుంది. నిరంతరం తన ప్రతిభను వివిధ రంగాల్లో ప్రదర్శనలను ఇస్తుండగా డిసెంబర్ 13 న లక్నోలో లక్నోలో ప్రారంభమవుతున్న బీసీసీఐ అండర్-19 మహిళల వన్డే టోర్న మెంట్ కు ఎచ్ సీ ఏ తెలంగాణ తరపున ఎంపిక కావడం, శ్లోక కృషికి వచ్చిన మరో గొప్ప అవకాశం అని గ్రామస్తులు పేర్కొంటున్నారు.జాతీయ స్థాయిలో ఫాల్గుణ రెడ్డి ఎదుగుదల ప్రారంభమైనది అండర్- 14 వయో విభాగంలోనే. లక్నోలో జరిగిన టోర్నమెంట్ లో మహారాష్ట్రపై కీలక వికెట్లు తీసి ఉమ్మడి తెలంగాణ, ఆంధ్ర జట్టు విజయంలో ఆమె అందించిన సహకారం విశేషంగా నిలిచింది. ఆ మ్యాచ్లో ఆమె చూపిన ప్రదర్శన కారణంగానే సీఐసీఎస్ఈ బోర్డు నిర్వహించిన. ఎంపికలో శ్లోకకు భారత అండర్-14 జట్టులో స్థానం లభించింది. అబాకస్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గణన సామర్థ్యాన్ని రుజువు చేసి కళారంగంలోనూ ఆమె ప్రత్యేక గుర్తింపు పొంది కూచిపూడి నర్తకిగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదే నైపుణ్యానికి గుర్తింపుగా ఆమెకు నాట్య మయూరి ఇంటర్నేషనల్ అవార్డు లభించింది.అలాగే వ్యక్తిత్వం ప్రజెంటేషన్, వేదికపై ప్రవర్తన వంటి అంశాల్లో పత్తా చాటిన పాల్గుణకు 2024లో మిస్ హైదరాబాద్ బిరుదు లభించడం శ్లోక బహుముఖతను స్పష్టంగా తెలియజేస్తోంది. శ్లోక ఫాల్గుణ రెడ్డి ప్రస్తుతం హైదరాబాదులోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐసీఎస్ సీ లో 11వ తరగతి చదువుతోంది. తండ్రి జైపాల్ రెడ్డి అర్కి టెక్ట్, తల్లి రాజేశ్వరి కావ్య హెచ్.ఆర్. కన్సల్టెంట్గా పనిచేస్తూ, కూతురు ప్రతిభ వికాసానికి దృఢమైన మద్దతుగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే అన్ని రంగాల్లో రాణిస్తున్నాను ఈ సందర్భంగా శ్లోక తన లక్ష్యాల గురించి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే నా ఉన్నతమైన అవకాశాల కోసం శ్రమిస్తున్నానని ఫాల్గుణ రెడ్డి తెలిపింది.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యం

## మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**సారంగాపూర్,డిసెంబర్12(జనం సాక్షి)**కాంగ్రెస్ బలపరిచిన కౌట్లబి గ్రామపంచాయతీ అభ్యర్థి యువకుడైన కాసారం దీపక్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నిర్మల్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీ హరిరావు, మాజీ మంత్రివర్యులు వేణుగోపాల చారి గ్రామంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టపోతా రెడ్డి బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాసారం దీపక్ న గెలిపించుకుంటే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకోవచ్చును అన్నారు. గ్రామానికి కావలసిన అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, తాగునీరు సరఫరా, ఉచిత విద్యుత్ మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. యువకుడు అందరికీ అందుబాటులో ఉండే కాసారం దీపక్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ వెంబడి రాజేశ్వర్, ఏం సి చైర్మన్ అబ్దుల్ హాది, అల్లూరి కృష్ణవేణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, కొత్త కాపు పోతారెడ్డి, బట్టు సాయన్న తేజు, గంగారెడ్డి, భూమన్న, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైన్స్ బందుతో కిటకిటలాడిన షాపులు

## ఎన్నికల నేపథ్యంలో 48 గంటలు షాపులు బంద్




**బెల్లంపల్లి, డిసెంబర్ 12, (జనం సాక్షి)**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వైన్ షాపులు 48 గంటల బంద్ ఉండటంతో వైన్ షాపులు కిటకిటలాడుతున్నాయి. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు వైన్ షాపులు బంద్ చేస్తున్నందున పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లకు పంచడానికి, అనుచరులకు ఇవ్వడానికి మద్యం స్టాక్ పెట్టుకున్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు పంపిణీ అడ్డుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఎన్నికలు కాస్ట్లీ గా మారాయి. సామాన్యుడు కనీసం ఎన్నికల్లో పోటీ చేయాలంటే జంకే పరిస్థితులు ఏర్పడ్డాయి. డబ్బున్నోళ్లే ఎన్నికల్లో పోటీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గరిబోడు ఎన్నికల్లో పోటీ చేస్తే ఎందుకు పోటీ చేస్తున్నావ్, పైసలు పెట్టకుంటే నీకెవరు ఓటేస్తారు అని ముందే చెప్పడంతో పేదలు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు.

# నవోదయ పరీక్షకు ఏర్పాటు పూర్తి..డిఈఓ బోజన్న

**నిర్మల్ బ్యూరో, డిసెంబర్12, (జనంసాక్షి)** జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్ష ఉదయం ఉదయం 11:30 నుండి పగలు 1.30 వరకు జరుగుతున్నదని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు .ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు నిర్మల్ జిల్లాలో 1552 మంది విద్యార్థులు హాజరగుతున్నట్లు వెల్లడించారు. బైంసా ప్రాంత విద్యార్థులకు బైంసాలోని ఆల్ ఫోర్స్ ,వేదం, వాసవి పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా కలవని ,నిర్మల్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ లోని సెయింట్ థామస్ హై స్కూల్, విజయ హై స్కూల్లో పరీక్ష కేంద్రాలుగా కలవని ,ఖానాపూర్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ దివ్య నగర్ లోని వాసవి హై స్కూల్ పరీక్ష కేంద్రంగా కలదని తెలియజేశారు .24 మంది విద్యార్థులకు చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు.పాటు కాగజ్ నగర్ లోని నవోదయ విద్యాలయానికి చెం దిన లెక్చరర్లు సెంటర్ లేబర్ అబ్జర్వర్లుగా నియమించబడ్డారని చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ,జిరాక్స్ సెంటర్లు మూసివేయబడి ఉంటాయని వెల్లడించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందితోపాటు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు .శుక్రవారం పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు .ఇన్విజిలేటర్లకు సూచనలు అందజేశారు.



# ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలి

## ఎంపీడీవో రవీంద్రనాథ్



**మహదేవపూర్ డిసెంబర్ 12 జనం సాక్షి** రెండో విడత జరిగే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఈనెల 17న సర్పంచ్ వార్డు మెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తున్నందున శుక్రవారం మహదేవపూర్ రైతు వేదికల్లో ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎమ్మార్వో రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన ప్రిసైడింగ్ అధికారులు స్టేజి 2 అధికారులకు మహదేవపూర్ రైతు వేదికలు శిక్షణ నిర్వహించడం జరిగిందని ఎన్నికలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ అన్నారు.ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎమ్మార్వో రామారావు మాట్లాడుతూ. ఈ నెల 17న సర్పంచ్ వార్డ్ సభ్యులకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున మహదేవపూర్ మండలంలో 162 పోలింగ్ స్టేషన్లకు ప్రెసిడెంట్ అధికారులు ఎలక్షన్ డ్యూటీ పడిన ఉద్యోగులు 18 గ్రామ పంచాయతీలకు స్టేజి 2 రిటర్నింగ్ అధికారులు గా విధులు నిర్వహించే ఉద్యోగులకు రెండో విడత ఒకరోజు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రెస్ ఎండింగ్ అధికారుల ది ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని పోలింగ్ దృష్ట్యా చేయవలసిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్కును ప్రతి ప్రిసైడింగ్ అధికారి తప్పకుండా చదవడమే కాకుండా అన్ని నియమాలను పాటించాలని ఎంపీడీవో సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు. అంతేకాకుండా అధికారిగా విధులు నిర్వహించే వారిని అన్ని అంశముల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుకూలంగా ఉండకూడదని ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇవ్వాలని చివరి వ్యక్తి ఓటు వేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి క్యూ వద్దకు వెళ్లి ఎవరూ లేరని నిర్ధారించుకొని పోలింగ్ స్టేషన్ తలుపులు మూసి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేయాలని అదేవిధంగా ఓటర్ తమ ఓటర్ స్లిప్పుతో పాటు ప్రభుత్వ అనుమతించిన ఏదేని ఫోటో గుర్తింపు కార్డును చూపించాలని కోరారు. ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారికి మాత్రమే ఓటు వేయుటకు అనుమతించాలని సూచించారు. శిక్షణ ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి మడకమధుకర్ టీచర్లు టిఓటిలుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్. ఎమ్మార్వో రామారావు. మండల విద్యాధికారి ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

# వేలాది మందితో దత్త క్షేత్రంలో ప్రధాన అనగాష్టమి వ్రతాలు

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 12 (జనం సాక్షి)**అష్ట సిద్దుల తో కూడిన అనగాష్టమి వ్రతం ఆచరించుకుంటే.. ఐశ్వర్యం.. ఆరోగ్యం. అన్ని సిద్దిస్తాయి అని అవధూత దత్త పీఠం ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ అన్నారు.. ప్రధాన అనగాష్టమిని పురస్కరించుకొని మార్గశిర బహుళ అష్టమి శుక్రవారం వరంగల్ నగరం లోని ములుగు రోడ్డు ప్రాంతంలో గల శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో ప్రధాన అనగాష్టమి వ్రతం లు నేత్ర పర్వంగా జరిగాయి.. 1000 మంది తో సామూహికంగా కొనసాగిన అనగాష్టమి వ్రతంను దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తుల తో కిట కిట లాడిన దత్త క్షేత్రం లో అనగాష్టమి వ్రతం ను భక్తులు అత్యంత భక్తి శ్రద్దల తో నిర్వహించారు.. వ్రతం అనంతరం నైవేద్య నివేదన మహా మంగళ హారతి తీర్ద ప్రసాదం వితరణ అనంతరం 3000 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం వితరణ జరిగింది పెద్ద ఎత్తున జరిగిన ఈ వ్రతల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు.. వైవీ వామన్ రావు.. డాక్టర్ లక్ష్మీనారాయణ..చేకిలం ఏకంబరం, కేతిరెడ్డి. విజేందర్ రెడ్డి.నిమ్మల యుగంధర్.. తోట శివ కుమార్.. జూలూరి శ్రీనివాస్ రావు.. వద్దే రవీందర్.. డాక్టర్ వద్ది రాజ్ శర్వాణి.. వడి చర్ల శ్రీనివాస్ మెడిశెట్టి కుమారస్వామి.. కర్రు ఓం ప్రకాష్.. తో పాటు.. దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్.. దత్త పీఠం వేద పండితులు.. ఆలయఅర్చకులు రాపాక గోపి కృష్ణశర్మ.. ఏసీపీ సత్యనారాయణ.. పలువురుప్రముఖులు పాల్గొన్నారు....

# అయ్యప్ప మహా పడిపూజ పోస్టర్ల ఆవిష్కరణ

## ఈనెల 15న అయ్యప్ప నగర సంకీర్తన

### 17 న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో మహా పడిపూజ



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 12 (జనం సాక్షి)** ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా వరంగల్ నగరంలోని రంగసాయపేటలో నిర్వహించే అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్ మాట్లాడుతూ ఈనెల 15న సోమవారం సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప నగర సంకీర్తన కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా 17వ సారి ఈనెల 17న బుధవారం ఉదయం అయ్యప్ప మహా పడిపూజను స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులు అధికంగా పడిపూజకు హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్, అయ్యప్ప స్వాములు కత్తి ఎల్లా గౌడ్, బజ్జు రి వీరేశం, గంద్రాతి కుమార్ , దేవలపల్లి మధు, గుంట తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## పుట్ట నాగరాజు గౌడ్

### మేకల ప్రశాంత్ సీనియర్ నాయకులు



**మల్లంపల్లి డిసెంబర్ 11 (జనం సాక్షి):**అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు గౌడ్ మేకల ప్రశాంత్ అన్నారు. గురువారం రోజున మమ్మద్ గౌస్ పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుట్ట నాగరాజుగౌడ్ మేకల ప్రశాంత్, గ్రామ ఎన్నికల పర్యవేక్షకుడు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ సురేష్ వార్డు సభ్యుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, నూతన రేషన్ కార్డులు, మహిళలకు వంట గ్యాస్ సబ్సిడీ, జీరో కరెంటు బిల్లు లాంటి పథకాలు అమలవు తున్నాయని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ సురేష్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది పలు వార్డుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**మహదేవపూర్ డిసెంబర్ 12 జనం సాక్షి.** సూరారం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు శుక్రవారం రోజున ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సూరారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చల్ల రాజిరెడ్డి మోహన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ చల్లరమేష్ రెడ్డి మాజీ దేవస్థానం చైర్మన్ చల్లకృష్ణారెడ్డి. బంధం శ్రీనివాస్ రెడ్డి బండమ్ లచ్చిరెడ్డి పిట్టల ధర్మయ్య. బాసాని శంకర్ వడ్లకొండ చంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చల్లరమేష్ రెడ్డి. సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి. రత్న మహేశ్వర్ రెడ్డి. ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు గ్రామ శాఖ అధ్యక్షుడు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల సామాగ్రి ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల , డిసెంబర్ 12, (జనంసాక్షి)** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన బీఆర్ఎస్ సర్పంచులు



**రేగొండ,డిసెంబర్ 12(జనం సాక్షి):**మండల వ్యాప్తంగా జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్లు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపొందిన సర్పంచ్ లకు మాజీ ఎమ్మెల్యే పలు సూచనలు జారీ చేశారు. పార్టీ పైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజల ఆశలను వొమ్ము చేయకుండా కష్టపడి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో రూపి రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ ముడతనపల్లి కుమారస్వామి, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గంజి అరుణ రజనీకాంత్ తో పాటు వర్డ్ సభ్యులు రావుల రమేష ,యం.డి యాకూబ్,యం.డి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 12 (జనం సాక్షి)**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. సుజాత హాజరై మాట్లాడుతూవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు.ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.2 వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించడం, 4 వీలర్ వాహనదారులు సీటుబెల్ట్ తప్పని సరిగా ధరిస్తూ ఉండాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదు. అలాగే లైసెన్స్ లేని వారు, మైనర్లు వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారుని...విద్యార్థులు అన్ని రంగాల్లో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆమె ప్రోత్సహించారు. అదేవిధంగా మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేస్తూ, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ బోధనా సిబ్బంది మరియు సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## చిట్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**చిట్యాల, డిసెంబర్ 12( జనం సాక్షి):** అనధికార పార్టీ కాదు, అధికార పార్టీని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చిట్యాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కట్కూరి పద్మ నరేందర్ అన్నారు.శుక్రవారం రోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కట్కూరి పద్మా నరేందర్ ప్రచారంలో భాగంగా స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.అధికార పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తే మీ ముందు ఒక సేవకుడిలా పని చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. సంపాదన కోసమే రాజకీయంలోకి రాలేదని అభివృద్ధి మాత్రమే ఏజెండాగా మీ ముందుకు వచ్చానని తెలిపారు. ఆశీర్వదిస్తే మీ ఇంటి ఆడపడుచుగా, చెల్లిగా, అక్కగా సేవలందిస్తానని తెలిపారు. ఒక్కసారి మాకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని తెలియజేశారు. ప్రజలంతా ఎదుటి వ్యక్తి నోట్ల కట్టలను తీసుకుని పేదోడికి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## మేనిఫెస్టో చూడు బ్యాట్ గుర్తుకు ఓటేయ్యి

**బెల్లంపల్లి, డిసె ంబర్ 12, (జనం సాక్షి)**మే నిఫెస్టో చూడు బ్యాట్ గుర్తుకు ఓటేయ్యి అని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్ర స్వతంత్ర అభ్యర్థి దుగ్యాల బాపు ప్రచారం చేస్తున్నాడు. శుక్రవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో ప్రచారం ముమ్మరం చేశారు. మేనిఫెస్టోను బాండ్ పేపర్ పై ప్రింట్ చేయించి ఆబాండ్ పేపర్ ను కలర్ జిరాక్స్ చేయించి ఇంటికి తిరిగి మేనిఫెస్టో కాపీ పంపిణీ చేసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నాడు. తాను గెలిస్తే ఖచ్చితంగా మేనిఫెస్టో అమలు చేస్తానని, ఒకవేళ చేయనట్లయితే నెన్నెల మండలం కేంద్రంలో ఉన్న రెండెకరాల భూమిని గ్రామప ంచాయతికి రాసిస్తానని ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకుం టున్నాడు. ప్రచారం చివరి అంకానికి చేరడంతో తనకు కేటాయిం చిన బ్యాట్ గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం ముమ్మరం చేశాడు.



# కాంగ్రెస్ కు ఓటమి భయం పట్టుకుంది

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు వంగేటి వేణు



**ఆత్మకూర్, డిసెంబర్ 12 (జనం సాక్షి):** స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో పార్టీ నేతలు పథకాలు ఆపేస్తామంటూ ప్రజలను భయపెడుతున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు వంగేటి వేణు అన్నారు. గురువారం నీరుకుళ్ళ లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోరుతూ ఆయన ప్రచారం చేపట్టారు. ఓటర్లను నేరుగా కలిసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా ప్రతిపక్ష పార్టీలపై బురద చల్లుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. తులం బంగారం రూ 2500 ఎక్కడని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే ప్రతిపక్ష నాయకులపై ఎదురుదాడికి దిగుతున్న అన్నారు. అభ్యర్థి తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నీరుకుళ్ళ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు.

# మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మూడో వార్డు జోరు ప్రచారం



**పెద్దవంగర డిసెంబర్ 12(జనం సాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో  భాగంగా. శుక్రవారం మండల కేంద్రంలోని మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బోగోజు సురేష్ బాబును, గౌను గుర్తుకు  ఓటు వేసి గెలిపించాలని జోరుగా ప్రచారం ఈ సందర్భంగా వార్డు సభ్యుడు సురేష్ బాబు మాట్లాడుతూ..సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటాడన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిసహాయ సహకారాలతో తండాను అభివృద్ధి చేస్తాడని, డిసెంబర్ 14 న జరిగే సర్పంచ్ బ్యాట్ గుర్తు , మరియు మూడో వార్డు గౌను ఎన్నికల్లో  గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో  చిలుక దేవేంద్ర, ఆచారి, కూతురు వెంకన్న, ఉప్పలయ్య రమేష్, సందీప్, ప్రవీణ్ వంశీ, మంజుల, జోగయ్య మల్లేష్, ప్రవీణ్, శ్రీను వెంకన్న, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి వార్డు సభ్యులకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శుభాకాంక్షలు

భీమదేవరపల్లిడిసెంబర్ 12(జనం సాక్షి)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని తాజా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొప్పూరు సర్పంచ్‌గా విజయం సాధించిన గద్ద కుమారస్వామి,వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ వారికి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కొప్పూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రజల కోరికలు నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గద్ద కుమారస్వామిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు, వార్డు సభ్యులు కుమ్మల నాగేష్ పద్మ, తూముల చిరంజీవి, గుడికందుల సప్న రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఅనుమండ్ల ప్రసాద్ రెడ్డి, గద్ద సంపత్, కొత్తకొండ నాగరాజు, అంబాల చక్రపాణి, కొమ్మెల రవీందర్,గడిపె వీరస్వామి, కొమ్ముల సుదర్శన్,గడిపె రమేష్ తాళ్లపల్లి బాలరాజు,రేనుకుంట్ల  సిద్ధార్థ,కొమ్మల కిరణ్,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు స్వల్ప రెమ్యూనరేషన్



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 12 ( జనం సాక్షి ) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి,10 రోజులపాటు విధులునిర్వహించిన వేలాది మంది ఉపాధ్యాయులు, అధికారులకు స్వల్ప మొత్తం రెమ్యునరేషన్ నిర్ణయించటం ద్వారా పంచాయతీరాజ్ శాఖ తీవ్రమైన అవమానానికి గురిచేసిందని, ఈ చర్య ను తెలంగాణ రాష్ట్ర యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్ ) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేసిన ఉద్యోగులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లిం చకుండా భిక్ష వేసినట్లు రోజుకు రెండు వందలకంటే తక్కువగా నిర్ణయించడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్టేజ్-1 రిటర్నింగ్ అధికారి కేవలం 3500 (10 రోజులకు),అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి 2,200,స్టేజ్-2 రిటర్నింగ్ అధికారి 2,000అదే సమయంలో ప్రతి రోజుకు సాధారణ టీఏ, డీఏ, అదనపు డీఏ చెల్లించాలని టీజీఎస్ఈసీ ద్వారా స్పష్టంగా ఆదేశించినదని అన్నారు. అయినా పంచాయ తీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి 10-12-2025 ఇచ్చిన మెమో ద్వారా ఈ మార్గదర్శకాలను తుంగలు తొక్కి, ఉపాధ్యాయులను ఘోరంగా అవమానించారని, స్టేజి 1,2 రిటర్నింగ్ అధికారుల మధ్య కూడా తీవ్రమైన వ్యత్యాసం ఉందని, ఫలితంగా గురువారం పూర్తయిన మొదటి విడత ఎన్నికల్లో పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధ్యాయులు ఈ రెమ్యూనరేషన్ ను తిరస్కరించా రని అన్నారు. కొన్ని జిల్లాల్లో ఆ రెమ్యునరేషన్ కూడా ఇవ్వలేదని దాంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోన య్యారని, మిగిలిన రెండు దశల  ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే పంచాయతీ రాజ్ శాఖ ఇచ్చిన మెమోను వెంటనే రద్దు చేయాలని, టీజీఎస్ఈసీ నిర్దే శించిన రేట్ల ప్రకారం పూర్తి టీఏ,డీఏ, మూడో వంతు అదనపు డీఏ చెల్లించాలని కోరారు. ఇప్పటికే విధులు పూర్తి చేసిన వారికి తేడా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ ద్వారాడిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన ట్లు, ఇంకా పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శికి, పంచాయతీరాజ్ డైరెక్టర్ కు మెమోరాండం సమర్పించి నట్లు వారు తెలిపారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

## ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,  డిసెంబర్ 12, (జనంసాక్షి )** జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా. సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సం?ల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధి చేసుకుందాం



**సారంగాపూర్,డిసెంబర్12(జనం   సాక్షి)**అధికార పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధి చేసుకుందామని మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి,కాంగ్రెస్ పార్టీ నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు కౌట్ల (బి), జామ్ గ్రామాల్లో గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమునాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపా యాలతో పాటు మరింత అభివృద్ధి జరగా లంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ హయంలో సారంగాపూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇల్లు లేని పేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలను మంజూరు ఇవ్వడం జరిగింది అని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, జిల్లామాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్మోహమ్మద్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు కొట్టే శేఖర్, గాజుల రవికుమార్ జూనియ గాజుల రవికుమార్, తదితరులు ఉన్నారు.

## కొప్పూర్‌లో ఉప సర్పంచ్‌గా మిర్యాల రాణి రాజు ఎన్నిక



భీమదేవరపల్లి డిసెంబర్ 12( జనం సాక్షి) భీమదేవరపల్లి మండల పరిధిలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వాయిదా పడిన ఉప సర్పంచ్ ఎన్నికలు శుక్రవారం శాంతంగా నిర్వహించారు. కొప్పూర్ గ్రామపంచాయతీకి చెందిన నలుగో వార్డు సభ్యురాలు మిర్యాల రాణి రాజు ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. ఎన్నికల నిర్వహణాధికారుల సమక్షంలో జరిగిన సమావేశంలో వార్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసారు. అనంతరం ఉప సర్పంచ్‌గా ఎన్నికైన మిర్యాల రాణి రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.సర్పంచ్ సహకారంతో ప్రజల సూచనలు తీసుకుంటూ పారదర్శకంగా పనిచేస్తాను.ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తాను అని తెలిపారు.గ్రామ ప్రజలు మహిళా సంఘాలు యువజన నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు కొత్త ఊపునిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## డి లిమిటేషన్ పేరుతో పరకాలకు అన్యాయం చేస్తే ఊరుకోం బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్



పరకాల, డిసెంబర్ 12 (జనం సాక్షి):పరకాల చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని విక్రయించే ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డి-లిమిటేషన్ పేరుతో పరకాల నియోజకవర్గాన్ని మార్చే కుట్ర జరుగుతుందని పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ మండిపడ్డారు .ఉద్యమకారులు పురిటిగడ్డ, నిజాం రజాకార్లతో పోరాడి ప్రాణాలర్పించిన పరకాలను గత బీఆర్ఎస్ పాలనలోనే జిల్లా ఏర్పాటు విషయంలో అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు.ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి చెందినవారు కానందున, జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆత్మకూరును నియోజకవర్గ కేంద్రంగా మారుస్తానని చెప్పడం నాయకుల ముందస్తు ప్రణాళిక ప్రకారం పరకాలను చరిత్రపుటాల నుంచి తొలగించేలా ఆత్మకూరు నియోజకవర్గం ఏర్పాటు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని నిరంజన్ ఆరోపించారు. ఇది పరకాల ప్రజల భావాలకు తీవ్రమైన దెబ్బ అని పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గాన్ని మార్చే ప్రయత్నం చేస్తే బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ఉగ్ర ఉద్యమం చేస్తామని స్పష్టంచేశారు. గ్రామపంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరకాల ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నిరంజన్ హెచ్చరించారు.

## ఢిల్లీలో జాతీయ సదస్సులో మండల సురేందర్‌కు మహాత్మా జ్యోతి బా పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు



భీమదేవరపల్లిజిడిసెంబర్ 12(జనం సాక్షి) ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ 41వ జాతీయ సదస్సులో తెలంగాణకు గౌరవం దక్కింది. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక వేత్త,బీసీ ఉద్యమ నాయకుడు మండల సురేందర్ పద్మశాలికి 2025 సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతి బా పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సుమనాక్షర్ చేతుల మీదుగా సురేందర్ అందుకున్నారు.సామాజిక న్యాయం బహుజన సంక్షేమం కోసం సాగించిన పోరాటాలు ప్రజా సమస్యలపై చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ నా ఎంపికకు సాయం చేసిన డాక్టర్ జితేందర్ మనుకు,అలాగే నా సేవలను గుర్తించి ప్రోత్సహించిన చిప్ప వెంకటేశ్వర్లు నాయకు హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ జాతీయ అవార్డుతో నా బాధ్యత మరింత పెరిగింది. బహుజన సమాజ హితానికి సామాజిక అంతరాలను తొలగించే దిశగా మరింత దృఢసంకల్పంతో పనిచేస్తాను అని పేర్కొన్నారు.అవార్డు కార్యక్రమానికి సాహిత్య, సామాజిక వర్గాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## శాంతియుత వాతావరణములో ఓటు హక్కును వినియోగించుకోవాలి

### సర్పంచుల వార్డు సభ్యులకు అవగాహన



మహదేవపూర్: డిసెంబర్ 12( జనం సాక్షి ) ఈనెల 17న నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఓటు హక్కువాలా విలువైనదని ప్రలోభాలకు వత్తిల్లకు లోను కాకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని శుక్రవారం రోజున ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎమ్మార్వో రామారావు అధ్యక్షతన సమావేశం మహదేవపూర్ రైతువేదికలో ఏర్పాటుచేసిన సర్పంచ్ వార్డు సభ్యులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా మహదేవపూర్ మండల ఎన్నికల అబ్జర్వేర్ సతీష్ మాట్లాడుతూ. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరు నూతనంగా బ్యాంకులో ఖాతా తీయవలసి ఉంటుందని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వార్డు మెంబర్ 30 వేల రూపాయల వరకు ఎన్నికల ఖర్చు చేయవలసి ఉంటుందని అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థులు 2011 జనాభా లెక్కల ప్రకారం 5, 000 జనాభా లోపు ఉన్న గ్రామపంచాయతీలో 1 లక్ష యాభై వేల వరకు. 5000 పైన జనాభా కలిగి ఉన్నచో 2,50,000 వరకు ఎన్నికల్లో ఖర్చు చేయుటకు అవకాశం ఉందునని సంబంధిత అభ్యర్థులు ఎన్నికలు పూర్తి కాగానే మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ఖర్చు అబ్జర్వేర్ కు జమ ఖర్చుల వివరాలు అందించవలసి ఉంటుందని తెలిపారు. అనంతరం ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ. ఎన్నికల నిబంధన మేరకు పోటీలో ఉండే అభ్యర్థులు ప్రచారాలు నిర్వహించుకోవాలని ప్రచారంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని పోలింగ్ సమయములో పోలింగ్ బూతుల వద్ద ప్రచారాలు చేయరాదని ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ . తాసిల్దార్ రామారావు అబ్జర్వర్ సతీష్ పోటీచేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల ముసుగులో బలవంతపు వసూళ్లు చేస్తున్న నిందితుల అరెస్టు



తొర్రూరు డిసెంబర్ 12 (జనం సాక్షి) : తొర్రూరు ఎస్సై జి. ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 11.12.2025 గురువారం సాయంత్రం 4.30 గంటలకి ధరావత్ ఆనంద్ ములుగు నివాసి పోచంపల్లి గ్రామం, పెద్ద వంగరలో తన బంధువుల ఇంటికి వెళ్లే క్రమంలో పాలకేంద్రం దగ్గర ఆగి అక్కడి వైన్ షాప్ లో లిక్కర్ కొనుక్కొని తన కారులో వెళ్తుండగా, ముగ్గురు వ్యక్తులు పోలీస్ సైరన్ ఉన్న కారులో వారిని వెంబడించి, దారి మధ్యలో అడ్డగించి వారిని మేము ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులమని, కారును చెక్ చేసి, కారులోని మద్యం పట్టుకొని ఇప్పుడు మీ మీద కేసు అవుతుందని, లక్ష రూపాయలు ఇస్తేనే మిమ్మల్ని వదులుతామని బెదిరించారు. ఆ క్రమంలో ధరావత్ ఆనంద్ ,డ్రైవర్ కుమార్ ను అతని కారును బంధించగా ఇతను బెదిరిపోయి వాళ్ల బామ్మర్ది దగ్గర అప్పటికప్పుడు ఒక లక్ష రూపాయలను సర్దుబాటు చేసి, వీరికి ఇచ్చి కారును అతని డ్రైవర్ను విడిపించుకున్నారు. ముగ్గురు వ్యక్తులలో ఒకతను సివిల్ డ్రెస్ లో ఉండగా మిగతా ఇద్దరూ అయ్యప్ప స్వామి మాలలో ఉన్నారు నిందితులు వాడిన కారును బట్టి వారిలో ఒక అతను జాటోత్ ఉపేందర్ సింగ్ తండ్రి భద్రు కేశ్య తండా హెచ్/ ఓ పెద్దమంగ్యా తండా గ్రామం(వెలికట్టే) తొర్రూరు మండలం, ఇతను సిగ్నేచర్ డిజిటల్ స్టూడియో యాంకర్ గా పనిచేస్తున్నాడు, జర్నలిస్టును అని చెప్పుకొని తిరుగుతాడు. అతన్ని గుర్తించి, నిన్న రాత్రి అతడిని వాళ్ళ ఇంటి వద్ద పట్టుకుని అరెస్టు చేయనైనది అతని వద్దనుండి నేరానికి వాడిన కారును బాధితుల దగ్గర నుండి వసూలు చేసిన రూపాయలలో ఇతను తీసుకున్న రూపాయలు 50,000 అతని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోనైనది ఇతని నేరం ఒప్పుకోలు మేరకు మిగతా ఇద్దరి నేరస్తుల్లో ఒకరు ఒక ప్రముఖ వార్త పత్రికలో తొర్రూర్ విలేకరిగా, మరో అతను ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ తొర్రూర్ రిపోర్టర్గా గుర్తించడం జరిగింది త్వరలోనే వారిని పట్టుకుని కోర్టు ముందు ప్రవేశపెడతాము పేర్కొన్నారు.


## మరిపెడ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ కు ప్రతిష్టాత్మకమైన ఎఫ్ఐఏపి డిస్టింక్షన్ అవార్డ్



మరిపెడ డిసెంబర్ 12 (జనంసాక్షి)మరిపెడ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ కు ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫోటోగ్రాఫిక్ ఆర్ట్ ( ఎఫ్ఐఏపి)లక్సంబర్గ్ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఏఎఫ్ఐఏపి (ఆర్టిస్ట్ఎఫ్ఐఏపి ) అవార్డు ప్రకటించారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ రంగంలో ఫక్రుద్దీన్ యొక్క విశేషమైన కళాత్మక నాణ్యత, సాంకేతిక నైపుణ్యం మరియు గణనీయమైన కృషికి ఈ గుర్తింపు లభించింది. అవార్డు వివరాలుఎఫ్ఐఏపి, యునెస్కోతో అనుబంధంగా ఉండి ప్రపంచవ్యాప్తంగా 100 కు పైగా దేశాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ అంతర్జాతీయ సెలూన్‌లలో (పోటీలలో) విజయవంతంగా పాల్గొని, అత్యుత్తమ ప్రమాణాలను ప్రదర్శించిన ఫోటోగ్రాఫర్‌లకు ఈ డిస్టింక్షన్‌లను ప్రదానం చేస్తుంది. ఫక్రుద్దీన్ యొక్క ఆర్టిస్ట్ డిస్టింక్షన్, అతని యొక్క ఫోటోగ్రఫీలో ఉన్నతమైన నైపుణ్యాన్ని మరియు సృజనాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది ఆర్టిస్ట్ వ్యాఖ్య ఈ గౌరవంపై ఫక్రుద్దీన్ స్పందిస్తూ ఈ ప్రతిష్టాత్మకమైన ఎఫ్ఐఏపి డిస్టింక్షన్‌ను అందుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని, గౌరవాన్ని కలిగించింది. నా పనిని అంతర్జాతీయ వేదికపై గుర్తించినందుకు ఎఫ్ఐఏపి కి ధన్యవాదాలనీ ఈ గుర్తింపు నా భవిష్యత్ ప్రయాణానికి మరింత స్ఫూర్తినిస్తుందనీ మన మహబూబాబాద్ జిల్లాలో ఈ అవార్డ్ అందుకున్న మొదటి వ్యక్తి ని నేనే కావడం ఎంతో ఆనందంగా,గర్వాంగా ఉందనీ.ఇది సాధించడానికి దోహదపడిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలన్నారు.

## ఇంటింటి ప్రచారంలో తోట శ్రీనివాస్

బెల్లంపల్లి, డిసెంబర్ 12, (జనంసాక్షి)బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ప్రచారానికి చివరి రోజు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి తోట శ్రీనివాస్ పటేల్ శుక్రవారం ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెన్నెల మండల కేంద్రంలో మునుపెన్నడు లేనంత అభివృద్ధి చేశానని, గడిచిన తన భార్య పాలనలో జరిగినంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని, తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తన గెలుపు సోపానాలు అన్నారు. తన గెలుపును అడ్డుకోవ దానికి కొందరు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నిన్నా ప్రజల అభిమానంతో భారీ మెజార్టీ గెలుపొం దుతానని ధీమా వ్యక్తం చేశారు. తోటప్రచారానికి నెన్నెల ప్రజలు బ్రహ్మారథం పట్టారు.



జనంసాక్షి




## తాడిచెర్ల ఓసీపీలో రక్షణ పక్షోత్సవాలు

**మల్హర్, డిసెంబర్ 12(జనం సాక్షి) :** వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా తాడిచర్ల ఓసిపిని శుక్రవారం సేఫ్టీ కమిటీ కన్వీనర్, సభ్యులు సందర్శించారు. మైన్ లోని అన్ని విభాగాలని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మైన్ లో కచ్చితమైన రక్షణ చర్యలు పాటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మైన్ లో తీసుకునే రక్షణ చర్యల పైనే మైన్ భావితవ్యం ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటరమణ, మైన్ ఏజెంట్ జీవకుమార్, సభ్యులు జాకీర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ప్రకాష్, జెన్కో జీఎం మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్లు శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ సర్పంచ్

**ఖానాపూర్ డిసెంబర్ 12 (జనం సాక్షి) :** దస్తురాబాద్ మండలం గొడిసిరియాల పంచాయతీ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థిగా ఎంపికైన మునీసుల రాజేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. దస్తురాబాద్ మండలం బుట్టాపూర్, మల్లాపూర్, రేమోజిపేట గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ రావు, రాజేష్, నరేష్, భూమేష్, ప్రవీణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా పరికి అనిల్ యాదవ్



**చెన్నారావుపేట, డిసెంబర్ 12 (జనం సాక్షి):** బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా పరికి అనిల్ యాదవ్ ను నియమించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ లు శుక్రవారం తెలిపారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన పరికి అనిల్ యాదవ్ ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ప్రకటించారు.

# ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, డిసెంబర్ 12(జనం సాక్షి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రెండవ సాధారణ ఎన్నికలు గ్రామపంచాయతీ 2025 ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సును నిర్వహించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే సభలకు ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఖర్చుల మండల వ్యయ పరిశీలకులు వెంకట్ సర్పంచులు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు సూచించారు. ఈ సదస్సులో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఆర్. వెంకట్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల నియమావళి, ఎన్నికల సంబంధిత ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. 5000 జనాభా కలిగిన గ్రామాలు సర్పంచ్ అభ్యర్థులు 1,50,000 వార్డు సభ్యులు 30,000, 5000 జనాభా దాటిన గ్రామ పంచాయతీలు సర్పంచ్ అభ్యర్థులు 2 లక్షల 50 వేలు, వార్డు సభ్యులు 50 వేలు ఖర్చు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల సందర్భంగా తీసిన సేవింగ్ ఖాతా నుండి డబ్బులు డ్రా చేసి ఖర్చులను వివరించాలన్నారు. ఎన్నికల అధికారులు పోలీస్ శాఖ అనుమతులు తీసుకున్న అనంతరం సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. పోటీలు పడుతూ ర్యాలీలు నిర్వహించరాదని సూచించారు. ర్యాలీలను అడ్డుకోవద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లను సృష్టిస్తే అభ్యర్థులు ఏ ఎన్నికలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సిబ్బందికి, పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి, మండల ఎన్నికల అధికారి వెంకట శివానంద్, ఎస్సై రాజేష్ రెడ్డి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఇతర ఎన్నికల నియమాలు గురించి సూచించారు.

# సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే

- 196లో 147 కాంగ్రెస్ వే
- పార్టీ నిబంధనలు అతిక్రమించడం సరికాదు
- ఎమ్మెల్యే పటేల్ వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ డిసెంబర్ 12 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ ముగిసిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలిచి గెలిచిన నూతన సర్పంచులను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాలకు చెందిన సర్పంచులకు సన్మానం చేసి మాట్లాడారు. నియోజకవర్గ%శీ% మొత్తంగా 197 సర్పంచులకు ఎన్నికలు నిర్వహించగా 147 కాంగ్రెస్ కైవసం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక అభ్యర్థిని బలపరిస్తే పార్టీ నిబంధనలను అతిక్రమించి మరొకరు పోటీలో ఉండడం వల్ల కొన్నిచోట్ల పార్టీ అభ్యర్థులకు నష్టం జరిగిందని ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. పార్టీ పరంగా అభ్యర్థిని నష్టం చేయడమే కాకుండా పార్టీ నిబంధనలను పక్కనపెట్టి బరిలో నిలిచి వారు కూడా నష్టపోవడం ఏమాత్రం సరికాదని ఈ విషయాన్ని కార్యకర్తలు, నాయకులు గమనించాలని బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని సర్పంచిగా గెలిచిన అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు శౌకత్ పాషా లతోపాటు నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, పార్టీ బాధ్యులు, తదితరులు ఉన్నారు.

## తాటికొండ గ్రామ సర్పంచ్‌గా మారపాక సుజనా శ్రీనివాస్

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 12 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండగ్రామ సర్పంచ్ గా మారపాక సుజనా శ్రీనివాస్ ఎన్నిక కావడం జరిగింది. గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మారపాక సుజనా శ్రీనివాస్ ( కాంగ్రెస్ ) సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా ఎడమ కట్టమల్లు ( కాంగ్రెస్) ఎన్నికయ్యారు.మొత్తం 12 వార్డు లకు గాను 8 వార్డు లు కాంగ్రెస్, 4 వార్డులు బీఆర్ఎస్ గెలుపొందారు.ఈసందర్భంగా నూతన సర్పంచ్ మార పాక సుజనా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, ఎంపి డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నా రు. తన గెలుపుకు కృషి చేసిన అందరికీ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.


మారపాక సుజనా శ్రీనివాస్ సర్పంచ్ తాటికొండ


ఎడమ కట్టమల్లు ఉప సర్పంచ్ తాటికొండ

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నిర్మల్(గ్రామీణం), సారంగాపూర్,సోన్, దిలావర్పూర్,నర్సాపూర్ (జి)కుంటాల, లోకేశ్వరం ఆరు మండలాల్లో రెండో దశ ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసినట్లుతెలిపారు. ఆన్ లైన్ విధానంలో మండలాల నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్లు, ఎంపీడీవోలు,జోనల్ ఆఫీసర్ల ను మండలాల వారిగా ఎన్నికల ఏర్పాట్ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,డిపిఓ శ్రీనివాస్,డీఈవో భోజన్న, జడ్పి సిఈఓ శంకర్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలను ప్రారంభించిన సేవ అధ్యక్షురాలు.



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో నస్పూర్ కాలనీ సీఈఆర్ క్లబ్‌లో సేవ అధ్యక్షురాలు ఉమరాణి శ్రీనివాస్ మహిళలకు బాంబ్ బ్లాస్ట్,టగ్ ఆఫ్ వార్,త్రో బాల్ పోటీలను,పిల్లలకు 50మీటర్స్ రన్నింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని,సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నస్పూర్,శ్రీరాంపూర్ కాలనీలలో మహిళలకు,పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని,పోటీలలో గెలుపొందిన వారికి 23వ తేదీన జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,సీనియర్ పిఓ ఎస్ సురేందర్,ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నర్సయ్య,సేవా సెక్రటరీ శ్రీమతి కొట్టే జ్యోతి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగిత



**చిట్యాలడిసెంబర్ 12( జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన గాజె రవీందర్ తన రియల్ మీ నార్జో మొబైల్ ని శుక్రవారం రోజు ఉదయం తన చేను నుండి ఇంటికి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో ఎక్కడో పోయిందని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కానిస్టేబుల్ లాల్ సింగ్ అట్టి మొబైల్ ని సీఈఐఆర్ పోర్టల్ లో పొందుపరికి 6 గంటల లోపు అట్టి మొబైల్ ని గుర్తించగా చిట్యాల సెకండ్ ఎస్ఐ బాధితుడికి అందించారు . అనంతరం బాధితుడు మాట్లాడుతూ పోగొట్టుకున్న మొబైల్ ని అతి తక్కువ సమయంలో గుర్తించి తిరిగి ఇప్పించినందుకు చిట్యాల పోలీసులకు ధన్యవాదాలు తెలిపాడు.

# అయ్యప్పస్వామికి మహా పడిపూజ, అభిషేకాలు







**ఏటూరునాగారం, డిసెంబర్ 12(జనంసాక్షి) :** మండల కేంద్రం లోని చెల్పక గ్రామంలో బోడ సత్యం గురుస్వామి నివాసంలో శుక్రవారం ఘనంగా అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం, అభిషేకాలు దేవాలయం అర్చకులు ఆనంద్ పాండే ఘనంగా నిర్వహించారు. దేవాది దేవతలకు పూజలు, కలిశ పూజా నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్పస్వామి మాల దారులకు సత్యం గురు స్వామి బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యం గురుస్వామి మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో, ఆయురుఆరోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, నివాసంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. స్వామి వారి కరుణా కటక్షాలు కుటుంబ సభ్యులపై ఉండాలని మొక్కుకున్నారు. వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి,అయ్యప్ప కు కుటుంబ సభ్యులు రకరకాల నైవేద్యం సమర్పించారు. భజన కీర్తనలతో, స్వాముల శరణు ఘోష తో గ్రామం దద్దరిల్లిపోయింది. అనంతరం మెట్ల పూజా స్వాములు, విచ్చేసిన గ్రామ భక్తులు కనులారా వీక్షించి, ఆలయ అర్చకులు పాండే పదునెట్టాంబడి వెలిగించగా కనులారా వీక్షించి ఒక్కసారిగా తన్మయత్వం పొందారు. పునకాలతో మహిళలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పర్వతాల లాలయ్య, బోలుసాని గౌరీ శంకర్, వసంత రమేష్, బొడ శంకర్, అల్లి శ్రీనివాస్, పాపన్న కన్నే స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలపై అవగాహన



**నెక్కొండ, డిసెంబర్ 12 (జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా సాగాలనే లక్ష్యంతో నెక్కొండ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎన్నికల అధికారి, ఎంపీడీవో యసం లావణ్య మాట్లాడుతూ అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి. ఖర్చుల వివరాలను సమయానికి, నిజాయితీగా ఎన్నికల అధికారులకు తెలియజేయాలి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రత్యర్థులు మీ ఖర్చులను బయటపెడితే మీకే ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి నియమ నిబంధనలు గౌరవించి ఎన్నికల ప్రక్రియను అందరూ కలిసి సజావుగా కొనసాగించాలి" అని సూచించారు. అభ్యర్థులు ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా వ్యవహరించాలని ఆమె హితవు పలికారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ దయాకర్, ఎన్నికల ఖర్చుల నిర్వహణ అధికారి శాంతి కిరణ్ ఇతర అధికారులు సర్పంచిగా వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..**



**పెద్దవంగర డిసెంబర్ 12(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా రామచంద్ర తండా గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ.. సర్పంచ్ అభ్యర్థి అయిన జాటోత్ వెంకన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని యశస్వి రెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ నెహ్రూ నాయక్, సుధాకర్, వెంకన్న బాబు సింగ్, రాజు దామోదర్, తదితరులు పాల్గొన్నారు..

## పోలింగ్ కేంద్రాల సందర్శన



**నడికుడ, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలు మూడో విడతలో భాగంగా ఈనెల 17 న జరుగబోయే సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల పోలింగ్ స్టేషన్ లను శుక్రవారం రోజున ఎంపీడీవో రామకృష్ణ, పరకాల సీఐ క్రాంతి కుమార్ సందర్శించారు. నడికూడ,ముస్త్యాలపల్లి,చౌటుపర్తి, నార్లాపూర్, వరికోల్,పులిగిల్ల,లో గల పోలింగ్ కేంద్రాలలో చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం, వసతులు సరిగా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో రామకృష్ణ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వో అశోక్, ఎఫ్ ఎస్ టి టీం ఉదయ్ కుమార్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, బిక్షపతి, కరుణ, మౌనిక, సాంబశివరావు, నర్సింగం కార్యాలయ సిబ్బంది గోవింద్ నవీన్ కుమార్, కారోబార్ లు చిరంజీవి,రమేష్,భాస్కర్, రమేష్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి, వార్డు సభ్యులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**భీమదేవరపల్లి, డిసెంబర్ 12(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని తాజా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొప్పూరు సర్పంచ్‌గా విజయం సాధించిన గద్ద కుమారస్వామి,వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ వారికి అభినందనలు తెలియజేసి శాలువా దించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కొప్పూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రజల కోరికలు నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గద్ద కుమారస్వామిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు, వార్డు సభ్యులు కుమ్మల నాగేష్ పద్మ, తూముల చిరంజీవి, గుడికందుల సప్న రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రచ్చ సంపత్, సీనియర్ నాయకులు అనుమండ్ల ప్రసాద్ రెడ్డి, గద్ద సంపత్, కొత్తకొండ నాగరాజు, అంబాల చక్రపాణి, కొమ్ముల రవీందర్, గడిపే వీరస్వామి, కొమ్ముల సుదర్శన్, గడిపే రమేష్ తాళ్లపల్లి బాలరాజు,రేనుకుంట్ల బిక్షపతి,మూరె సిద్ధార్థ, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం

**జోరు పెంచిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**పెద్దవంగర డిసెంబర్ 12(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ చేతుల్లో మళ్లీ మోసపోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు కోరిపల్లి అవుతాపురం, రాజమౌన్సింగ్ తండా, పోచంపల్లి,బొమ్మకల్,వడ్డే కొత్తపల్లి, గ్రామ పంచాయతీలలో స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ గ్రామ పంచాయతీల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సోమనరసింహారెడ్డి, శ్రీరామ్ సుధీర్, సంజయ్ జ్ఞానేశ్వర్, కృష్ణారెడ్డి, యాకన్న శ్రీను వెంకన్న రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు గౌడ్, మేకల ప్రశాంత్**

**మల్లంపల్లి,డిసెంబర్11(జనం సాక్షి):** అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు గౌడ్,మేకల ప్రశాంత్ అన్నారు. గురువారం రోజున మమ్మద్ గౌస్ పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుట్ట నాగరాజుగౌడ్,మేకల ప్రశాంత్, గ్రామ ఎన్నికల పర్యవేక్షకుడు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ సురేష్ వార్డు సభ్యుల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని,ముఖ్యంగా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, నూతన రేషన్ కార్డులు, మహిళలకు వంటగ్యాస్ సబ్సిడీ, జీరో కరెంటు బిల్లు లాంటి పథకాలు అమలవుతున్నాయని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ సురేష్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## కొప్పూర్‌లో ఉప సర్పంచ్‌గా మిర్యాల రాణి రాజు ఎన్నిక



**భీమదేవరపల్లి డిసెంబర్ 12( జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండల పరిధిలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వాయిదా పడిన ఉప సర్పంచ్ ఎన్నికలు శుక్రవారం శాంతంగా నిర్వహించారు. కొప్పూర్ గ్రామపంచాయతీకి చెందిన నలుగో వార్డు సభ్యురాలు మిర్యాల రాణి రాజు ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. ఎన్నికల నిర్వహణాధికారుల సమక్షంలో జరిగిన సమావేశంలో వార్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసారు. అనంతరం ఉప సర్పంచ్‌గా ఎన్నికైన మిర్యాల రాణి రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం. సర్పంచ్ సహకారంతో ప్రజల సూచనలు తీసుకుంటూ పారదర్శకంగా పనిచేస్తాను. ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తాను అని తెలిపారు. గ్రామ ప్రజలు మహిళా సంఘాలు యువజన నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.